

7 లో

## మాయల పకీరు మాటలు నమ్మొద్దు

– తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కమిటీ చైర్మన్ పొంగులేటి




మనం ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

బుధవారం | 09 | ఆగష్టు | 2023 | పేజీలు : 7


# వృత్తిదారులకు ఆర్థిక చేయూత





### నియోజకవర్గానికి 300 మంది ఎంపిక

### రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

### లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

**ఖమ్మం, ఆగస్టు 8 (మనం బ్యూరో) :** వృత్తిదారులకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి వంద శాతం సబ్సిడీపై రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయలు అందిస్తున్నదని, ఇకపై నియోజకవర్గానికి 300 మందికి చొప్పున ప్రతి నెలా పంపిణీ చేయనున్నామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రం విడివోస్ కాలనిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ అధ్వర్యంలో బిసి కుల వృత్తిదారులకు రూ. లక్ష సాయం పథకానికి సంబంధించి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి, పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. తెలంగాణ అన్ని వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నదని అన్నారు. కుల వృత్తులకు గ్రాంట్ గా లక్ష రూపాయలు అందచేసి వారి పనిముట్లు కొనుగోలు చేసుకోవడానికి సహాయ పడాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అర్హులకు అందిస్తున్నదని వివరించారు. నియోజకవర్గానికి 300 చొప్పున ప్రతి నెల ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో అర్హులైన మొత్తం 14808 మందిని అధికారులు గుర్తించారని వారందరికీ పంపిణి చేస్తామన్నారు. ఎలాంటి షరతులు లేకుండా ఇచ్చే ఈ రుణాలు లబ్ధిదారులు తమ వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ప్రతి నెలా ఇదే సమయంలో ఈ రుణాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. నిరుపేదలకు, సొంత గృహాలు లేని వారి కోసమే ప్రభుత్వం గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టినట్లు, ఈ పథకం కోసం దరఖాస్తుల సమర్పణకు జిల్లాలో ప్రతి తహసిల్దార్, మున్సిపల్, కలెక్టరేట్ కార్యాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి గృహలక్ష్మి కింద 3 వేల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1100 మంది లబ్ధిదారులకు దళిత బంధు పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వాటిని సైతం అర్హులైన దళితులకు అతి త్వరలోనే పంపిణి చేస్తామన్నారు. రైతులకు రైతుబంధు, 6లో..

## గందరగోళంగా గృహలక్ష్మి దరఖాస్తు ప్రక్రియ



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 8 (మనంప్రతినిధి) :** జిల్లాలో గృహలక్ష్మి పథకం కొరకు దరఖాస్తుదారులు పలు ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం. దరఖాస్తు గడువు తక్కువ ఉండడంతో జిల్లాలోని, మున్సిపల్ ప్రాంతాలు, మండలాలకు చెందిన చాలామంది మహిళలు మంగళవారం పనులు వదులుకొని మీసేవ కేంద్రాల చుట్టూ ప్రదర్శనలు చేశారు. దరఖాస్తు ఫారం తో పాటు, కావలసిన జిరాక్సులు తీసుకొని మండల కేంద్రానికి వెళ్లి అధికారులకు దరఖాస్తులు అందజేద్దామంటే, మాకు కాదు వారికి అంటూ, ఈ దరఖాస్తు ఫారం కాదు, వేరొకటంటూ, మేము కూడా తీసుకోము మీ పంచాయితీ కార్యదర్శులకు ఇవ్వమంటూ, అనేక రకాల ఇబ్బందులకు దరఖాస్తుదారులను గురి చేస్తున్నట్లు సమాచారం. పంచాయతీ కార్యదర్శులను అడిగితే, అవి మాకు కాదు తహసీల్దార్ కు అందజేయాలని, దీనిపై మాకు ఇంతవరకు ఎలాంటి సమాచారం లేదని తిప్పి పంపుతున్న వైనం జిల్లా అంతటా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ప్రభుత్వ పథకాల నియమ నిబంధనల గురించి, మొదలు చివరి గడువుల గురించి, ఎలాంటి సమాచారం ప్రజలకు ఇవ్వకుండా గుట్టు చప్పుడు కాకుండా మండల అధికారులు వ్యవహరిస్తున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే దరఖాస్తు తో పాటు జత చేయాల్సిన సర్టిఫికెట్లు రెండు రోజుల్లో ఎలా పొందుతామంటూ దరఖాస్తుదారులు వాపోతున్నారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు మూడు రోజులు గడువు మాత్రమే అని విస్తృత ప్రచారం జరిగిన నేపథ్యంలో, గృహలక్ష్మి పథకం గురించి మండలాధికారులకు మంగళవారం మధ్యాహ్నం వరకు ఎటువంటి సమాచారం లేదని, గ్రామపంచాయతీ కార్యదర్శులైతే ఇప్పటికీ పథకం గురించి తమకేమీ తెలియదు 6లో..

## బిసి, ముస్లింబంధు దరఖాస్తుల విచారణ నివేదికలు అందచేయండి

**– జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

**– జిల్లాలో బిసి బంద్ పథకానికి 13657 దరఖాస్తులు**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగష్టు 8 (మనం ప్రతినిధి) :** బిసి బంధు, ముస్లింబంధు దరఖాస్తుల విచారణ నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మున్సిపల్ కమిషనర్లును , యంపిడిఓలను ఆదేశించారు . మంగళవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో బిసి బంధు , ముస్లింబంధు , దళితబంధు , గృహలక్ష్మి తదితర అంశాలపై మున్సిపల్ కమిషనర్లు , యంపిడిఓలతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బిసి బంద్ పథకానికి 13657 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు . పథకాలకు వచ్చిన దరఖాస్తులు ఆధారంగా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని చెప్పారు . అర్హుల జాబితాను సంబంధిత మండలాల యంపిడిఓలు , మున్సిపల్ పరిధిలోనైతే మున్సిపల్ కమిషనర్లు , ప్రత్యేక అధికారులు ధృవీకరణతో నివేదికలు అందచేయాలని చెప్పారు . ఈ పథకాల ద్వారా ఏర్పాటు చేసిన యూనిట్లు పరిశీలన చేసి పోర్టల్లో ఫోటోలను అప్లోడ్ చేయాలని చెప్పారు . ఈ పథకాలతో ఏర్పాటు చేసిన యూనిట్లు ప్రతి మూడు నెలలకు ఒక సారి అధికారులు పరిశీలన చేసి నివేదికలు అందచేయాలని చెప్పారు . కుల వృత్తి దారులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు చెప్పారు . వృత్తినే ఆధారంగా చేసుకుని జీవిస్తున్న కుటుంబాలు ఆర్థిక స్వావలంబనకు ఎంతగానో దోహదపడతాయని చెప్పారు . గృహలక్ష్మి 6లో..

# స్థానిక గిరిజనులకే మద్యం షాపులు కేటాయించాలని పేసా గ్రామసభ తీర్మానం

**భద్రాచలం, ఆగస్టు 7( మనం న్యూస్):** భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో సమ్మక్క సారక్క ఫంక్షన్ ఆవరణలో ఆదివాసీలతో పేసా గ్రామసభ నిర్వహించారు. సీనియర్ ఆదివాసి పెద్ద ముర్ల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు ఆదివాసి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏ4 మద్యం షాపుల టెండర్లపై ఏకపక్షంగా ఆగస్టు రెండో తేదీన జరిగిన తీర్మానాలు వ్యతిరేకించాలని, అలాగే భద్రాచలం పరిధిలో స్థానిక ఏజెన్సీ గిరిజనులకు మద్యం షాపులు కేటాయించాలని, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని, రిజిస్టర్ అయిన గిరిజన సొసైటీలకు అవకాశం కల్పించాలని చేతులు ఎత్తడం ద్వారా ఏకగ్రీవంగా తీర్మానించారు. గిరిజన చట్టాలు సంక్షేమ పథకాలు లబ్ధిదారులు ఎంపిక పూర్తిగా1996 పిసా చట్టం అనుసరించి గ్రామ సభకి సర్వ అధికారులు ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ తీర్మానాన్ని సంబంధిత అధికారులకు పంపారు. అలాగే అర్హులైనటువంటి పేదలకు భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు అవకాశం కల్పించాలని,ఇట్టి విషయంలో రాజకీయ జోక్యం సరికాదని ఈ సందర్భంగా హితవు పలికారు. గ్రామసభ సమావేశంలో పేసా కార్యదర్శి గుండు శరత్, భద్రాచలం ఆదివాసి సమితి అధ్యక్ష కార్యదర్శులు పూనెం కృష్ణ, రవి వర్మ గౌరవ సలహాదారులు పూనెం వీరభద్రం



మాజీ ఎంపీపీ గొంది బాలయ్య, ఆదివాసి కొండ రెడ్ల సంఘం నాయకులు ముర్ల రమేష్, ఆదివాసి నాయకుపోడు సేవా సంఘం నాయకులు జగ్గ పుల్లయ్య, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కుంజ శ్రీనివాస్, ఆదివాసి మహిళా చైతన్య శక్తి నాయకులు కొండ్రు సుధారాణి, కొరాసా చిట్టిబాబు దొర, సున్నం గంగా,పిట్టల బేబీ రాణి, కనితి రాదా, సొందే రవికుమార్ చిచ్చడి సత్యనారాయణమూర్తి కుంజా విజయ, అట్టం కమల, వసుంధర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మద్యం టెండర్లకు సంబంధించిన తీర్మానం తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్ధిదారులు ఎంపిక తీర్మానాలు చేశారు.

## రాగిజావ ప్రారంభం

**దమ్మపేట, ఆగష్టు8(మనం న్యూస్):** దమ్మపేట గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రవేశ పెట్టిన రాగి జావా కార్యక్రమం మంగళవారం ఉదయం సర్పంచ్ ఉయ్యాల చిన్న వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ ధారా యుగంధర్, ఎస్ఎంసి



చైర్మన్ పాకనాటి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల పోషకాహారం దృష్ట్యా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ ఉపయోగించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మస్తాన్ అలీ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సెయింట్ పాల్స్ రేయాన్ కిడ్స్ వరల్డ్ వారు ఎల్లో డే కార్యక్రమం

**భద్రాచలం ,ఆగస్టు 8 (మనం న్యూస్) :** స్థానిక ఎస్ఆర్ఎన్ కాలనీలోని సెంట్ పాల్స్ పాఠశాల ఆవరణంలో సెయింట్ పాల్స్ రేయాన్ కిడ్స్ వరల్ వారు ఎల్లో డే కార్యక్రమాన్ని పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం



విద్యార్థులు కలిసి తల్లితండ్రుల సమక్షంలో ఆహ్లాదకరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. అబ్రహం ఎల్లో కలర్ ప్రాధాన్యత, ప్రాముఖ్యతను వివరిస్తూ, ఈ కలర్ విద్యార్థుల జీవితానికి సంబంధించి తెలివిని పోజిటివిటీని, మోటివేట్ స్కిల్స్ ను అభివృద్ధి చేసుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులను ఆశీర్వదించి వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పాఠశాల చైర్మన్, ప్రధానోపాధ్యాయురాలు రెవ. డా. కే రాధా మంజరి ఎల్లో డే సందర్భాన్ని పురస్కరించు కొని విద్యార్థులకు ఆశీర్వచనాలు అభినందనలు, ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి పిల్లలకు ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యనందిస్తూ అవగాహన కలిగిస్తున్న పాఠశాల యాజమాన్యానికి తల్లిదండ్రులు ప్రత్యేక వందనాలు తెలియజేశారు.

## ఐటీడీఏ పిఓని కలిసిన జెడ్పీటిసి

**బూర్గంపహాడ్ , ఆగస్టు 8 (మనం న్యూస్):** భద్రాచలం ఐటీడీఏ పిఒ ప్రతిక్ జైన్ ని జెడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత, అంజనాపురం సర్పంచ్ భూక్యా భారతి మర్యాద



పూర్వకగా కలిశారు. ఈ సందర్భంగా మండలం లో ఉన్న రోడ్లు పలు సమస్యలు గురించి పిఓతో చర్చించారు.



## గార్లఒడ్డు యువకుడికి ఎస్ఐ కొలువు

**ఏన్కూరు, ఆగస్టు 8(మనం న్యూస్):** తాజాగా విడుదలైన ఎస్సై ఫలితాల్లో మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామానికి చెందిన బంగారు కిషోర్ ఎస్సై కొలువుకు ఎంపికయ్యాడు. ఆదివారం పోలీస్ శాఖ విడుదల చేసిన ఫలితాల్లో ఎస్సై ఉద్యోగం సంపాదించాడు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి, ఎలక్ట్రికల్స్ లో బీటెక్ పూర్తి చేసి, హైదరాబాదులో గ్రూపు 1 పరీక్షలకు శిక్షణ తీసుకుంటూ తొలి ప్రయత్నంలోనే ఏఆర్ విభాగం నుండి ఎస్సైగా ఎంపికయ్యాడు. తన తండ్రి బంగారు వెంకటేశ్వర్లు పాలు అమ్ముతూ తమని చదివించాడని, ఆయన ప్రోత్సాహంతోనే ఎస్సై ఉద్యోగం సాధించానని, తన విజయానికి సహకరించిన గురువులకు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కిషోర్ కు గ్రామస్తులు అభినందనలు తెలుపుతున్నారు.

## ఇమామ్ మౌజన్ల గౌరవ వేతన అమలు ఉత్తర్వులపై హర్షం

### – మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ యాకూబ్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 8 (మనంప్రతినిధి):** గత నాలుగు సంవత్సరాల క్రితం గౌరవ వేతనాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న 7 వేల మంది ఇమామ్, మౌజన్ లకు, గౌరవ వేతనాలను మంజూరు చేస్తున్నట్లు మైనార్టీ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేయటం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు యండీ యాకూబ్ పాషా మంగళవారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతంలో 2015 నుంచి 9995 మంది ఈ గౌరవ వేతనాలు పొందుతున్నారనీ, ముఖ్యమంత్రి కేసిఆర్ నిర్ణయంతో మరో 7 వేల మందికి అవకాశం కల్పించడంతో మొత్తం 17 వేల మంది ఇమామ్,



మౌజన్లు రాష్ట్ర వ్యాప్తంగా గౌరవ వేతనాలు అందుకోనున్నట్లు ఆయన తెలిపారు. నూతనంగా గౌరవ వేతనం అందుకోనున్న 7 వేల మంది ఇమామ్, మౌజన్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటారన్నారు. అదేవిధంగా, ఈ గౌరవ వేతనాలు రెండు నెలలకు ఓ సారి కాకుండా, ప్రతినెల నేరుగా వారి ఖాతాలకు బదిలీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

**భద్రాచలం ఆగస్టు8( మనం న్యూస్) :** జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండలంలో అర్హులైన పేదలు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకునే వారు జీవో నెంబర్ 25 ప్రకారం గ్రామంలో మహిళ పేరు తో సొంత ఇంటి స్థలం, మహిళ పేరుతో స్థల ధ్రువీకరణ పత్రంతో పాటు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు,నివాస ధ్రువీకరణ ,ఆదాయ ధ్రువీకరణ , కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జత చేసి ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయం సమయం వేళలో ఎండిఓ కార్యాలయంలో 10 వ తేదీ సాయంత్రం వరకుఅందజేయాలని, ఆ రోజే దరఖాస్తు సమర్పించడానికి చివరి రోజు అని, ఒకవేళ ఆ ఇంట్లో మహిళ ఎవరు లేకపోతే ఆ ఇంట్లో పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.దరఖాస్తు ఫారం స్థానిక మీసేవ కేంద్రంలో ఉంటుందని . అట్ట దరఖాస్తు ఎంపీడీవో కార్యాలయంలో కానీ సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి గాని ఇవ్వగలరు అని స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి తెలిపారు.

## ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసిన బూర్గంపహాడ్ వాసులు

**బూర్గంపహాడ్, ఆగస్టు 8 (మనంన్యూస్) :** భారతీయ సర్వ సమాజ్ మహా సాంగ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇస్రం శ్రీనివాసరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెవిఆర్ మూర్తి భద్రాచలం అసెంబ్లీ ఇంచార్జ్ సుధాకర్ గార్లపాటి ఢిల్లీలోని కేంద్ర




న్యాయశాఖ సామాజిక శాఖ మంత్రివర్యులు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ రాందాస్ హతావలె ని వారి నివాసంలో కలిశారు. ప్రధానంగా బూర్గంపాడు మండలంలోని సారపాక ముంపు ప్రాంతాలకు సంబంధించి సుమారు 2000 మందికి పైగా ఇల్లు లేని నిరుపేదలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి భద్రాచలం ఐటిడిఏ పిఓ కి ఫారెస్ట్ అధికారులకి సర్వే డిపార్ట్మెంట్ అధికారులకు సర్వేనెంబర్ 10 లోగా ల భూమిపై సర్వే నిర్వహించి అర్హత కలిగిన రెండు వేల మందికి పైగా ఉన్నటువంటి ముంపు బాధితులు ఆదుకునేలా చూడాలని కోరారు. అదే క్రమంలో గ్రామాల్లో సిసి రోడ్లు డ్రైనేజీలు పక్క ఇల్లు మంజూరు చేసే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని వినతి పత్రాన్ని అందచేశారు. స్పందించిన మంత్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి భద్రాచలం ఐటిడిఏ పిఓ కి గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ సెక్రటరీకి కార్యాలయం నుంచి లేఖ రాస్తానని ముంపు బాధితులకు త్వరలోనే న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఇస్రం శ్రీనివాసరావు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి భారతీయ సర్వ సమాజ్ మహా సంగ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం కె.వి.ఆర్ మూర్తితెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి కాసిం సతీష్ మాదిగ పీటర్ కొంపెల్లి ప్రభుదాస్ నేషనల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆర్పిఐ పార్టీ నేషనల్ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

## – టీఎస్ పిఆర్టియు మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి



**పినపాక, ఆగష్టు 08 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా ఏజన్సీ నిబంధనలకు భంగం కలుగకుండా ఉపాధ్యాయులకు నివాస స్థలాలు నామ మాత్రపు రుసుముతో కేటాయించాలని, న్యాయస్థానంతో ఎన్నికల కమిషన్ తో ఉత్పన్నమైయే పరిస్థితులు సమన్వయం చేసుకోని పరిష్కరించి అవసరమైతే అడహాక్ పద్ధతిలో పదోన్నతులు, బదిలీలు షెడ్యూలు ప్రకటించాలని టీఎస్ పీఆర్టీయూ మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం తహాశీల్దార్ కార్యాలయంలో యూడిసి రమేష్ కు యూనియన్ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం అధ్యక్షులు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ 2003లో నియామకమైన వారికి తక్షణమే ఓపిఎస్ ఉతర్వ్యాలు ఇస్తూ సిపిఎస్ ను వెంటనే రద్దుచేయాలన్నారు. 1-07-2023 నుండి 30% మధ్యంతర భృతి ప్రకటించాలని, 2వ పి.ఆర్.సి. కమీషన్ నియమించి 30 రోజులలో నివేదిక అమలుచేయాలన్నారు. ఎస్ఎస్ఏ లో పనిచేయుచున్నా ఐ ఈ ఆర్ బి, కేజీబీవీ, సి ఆర్ పి, సీసీఓ, ఎం ఐ ఎస్, డిఏఈఓ వంటి సహా ప్రభుత్వ ఆధీనంలోగల విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు మినిమం టైంస్కేలు ఇచ్చి రేగ్యూలర్ చేయాలన్నారు.ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న తాత్కాలిక, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని, ప్రతినెల 1వ తేదీన జీతాలు జమచేయాలన్నారు. ఏరియర్స్ బిల్లులు ఎస్టిఓ తో ఆమోదించబడిన వెంటనే సొమ్ము జమచేయాలని, పిఆర్సి, డి ఏ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. రిటైరైన, చనిపోయిన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్లు వారి ఖాతాలలో వెంటనే జమచేయాలన్నారు.పీఈటీ, పండిట్ల అప్గ్రేడేషన్, పోస్టుల మంజూరీచేసి ప్రమోషన్లు నిర్వహించాలని, 30 సం౹౹ లుగా పెండింగ్లోవున్న 398/- స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను జోనల్ పోస్టులుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, కృష్ణ ప్రసాద్, సాంబమూర్తి, బన్సిలాల్, సమ్మక్క,కిషోర్,మోతిలాల్,బాలకృష్ణ,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# 12న జిల్లాల కేంద్రాలలో ర్యాలీలు, ,ధర్నాలు

## టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండలాధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్



**మణుగూరు, ఆగస్టు 8 (మనం న్యూస్):** ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 12వ తేదీన జిల్లా కేంద్రాలలో యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో జరిగే ర్యాలీలు ధర్నాలను అందరూ పాల్గొని విజయవంతం చేయాలని 8 ఆగస్టు 2023 మంగళవారం జిల్లా పరిషత్( కో ఎడ్యుకేషన్ ) ఉన్నత పాఠశాల మణుగూరు లో జరుగుతున్న వృత్యాంతర శిక్షణ ఎఫ్ ఎల్ ఎన్ మూడవ బ్యాచ్ చివరి రోజున అశ్వాపురం మణుగూరు మండలాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఉద్దేశించి టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం వెంటనే నూతన వేతన సవరణ కమిషను నియమించి మధ్యంతర మృతిని ప్రకటించాలని, నూతన పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను సత్వరమే చెల్లించాలని అన్నారు. ఆదాయ పన్ను పరిమితిని ఎనిమిది లక్షలకు పెంచాలని, పి ఈ టి,పండిట్ పోస్టుల పదోన్నతులు, ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆగస్టు 12న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీలు బదిలీల గోడ పత్రికను కోర్స్ డైరెక్టర్ ఎంఈఓ వీరస్వామి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ ఎంఈఓ వీరస్వామి, రిసోర్స్ పర్సన్స్, టీఎస్ యుటిఎఫ్ మణుగూరు మండల అధ్యక్షులు షేక్ మీరా హుస్సేన్ ఉపాధ్యక్షులు టి వెంకన్న, సీనియర్ నాయకులు నిట్ట రాంబాబు, ఎం కుమారస్వామి, వజ్రా కృష్ణమూర్తి, స్వరూప రాణి, బాయ్ అమ్మ, పూజిత, రెండు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

## మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట ఉపాధ్యక్షులు సిద్దెల తిరుమల రావు



**మణుగూరు ఆగస్టు 8 (మనం న్యూస్ ):** ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని,మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట ఉపాధ్యక్షులు సిద్దెల తిరుమల రావు అన్నారు. మంగళవారం ఆయన ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తమ సంఘం కార్యాలయంలో తనరచనలు, పాట,భాని ద్వారా ప్రజా చైతన్య వంతం చేసిన గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తిరుమలరావు మాట్లాడుతూ.గద్దర్ లాంటి వ్యక్తుల మాటలు, పాటలు, వారి జీవితాలు ఎప్పటికీ స్ఫూర్తినిస్తూ జీవించే ఉంటాయన్నారు. తన పాటలతో ప్రజా చైతన్యానికి ఎనలేని కృషి చేసినప్రజాయుద్ధనౌక గద్దర్ అనికొనియాడారు. తనగళంతో ప్రజలను కదిలించిన గద్దర్ మృతితో ప్రజా ఉద్యమాల్లో, పౌరహక్కుల పోరాటాల్లో ఒక శకం ముగిసినట్లు అయ్యిందన్నారు. జానపదాలతో ప్రజలను ఆలోచింపజేసిన ప్రజానాయకుడు గద్దర్. ప్రజా గాయకుడి మరణం బడుగు, బలహీన వర్గాలకు తీరని లోటు అన్నారు. గద్దర్ అన్న తన ఆట, పాట,మాటతో తెలంగాణ ప్రజల్లో ఉత్తేజాన్ని నింపుతూ పెత్తనాలకు, దోపిడీ, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిస్తూ ఉద్యమాలలో ముందున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తనదైన శైలిలో పాటలు రాస్తూ పడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో క్రియాశీల పాత్ర పోషించాడన్నారు. తాడిత,పీడిత ప్రజల పక్షాన నిలిచి వారి ప్రయోజనాల కోసం కడవరకు పోరాడిన ఘన చరిత్ర అని ఆయనకి జోహారులు అంటూ నినదించారు.నేటి తరం,జర్నలిస్టులు, మేధావి వర్గం సైతం ఆయన ఆశయ సాధనకై కృషి చేయాలని,పేదల పక్షాన పోరాటాలు కొనసాగించాలన్నారు.

# సోంపల్లి జ్వర పీడిత బాధితులను పరామర్శించిన విజయ్ గాంధీ

## సర్పంచ్-ఉపసర్పంచ్ నేతృత్వంలో బాధితులకు పరామర్శ



**బూర్గంపహాడ్, ఆగస్టు 8 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సోంపల్లి గ్రామపంచాయతీ లో ప్రబులుతున్న విషజ్వరాల నేపథ్యంలో...స్థానిక ప్రజలు తీవ్రస్థాయిలో అనారోగ్యానికి గురై సమీప పాల్వంచ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న సందర్భంగా వారిని సోంపల్లి సర్పంచ్ ఉపసర్పంచ్ తాటి వీరాంజనేయులు పెంకే సంతోష్ సమక్షంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ పరామర్శించారు. ఆరోగ్య క్షేమాలను గురించి అడిగి తెలుసుకున్నారు.

# ఆదివాసీ కుటుంబాల స్థితి గతులను పరిశీలించిన వగ్గేల పూజ



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 08 (మనం న్యూస్) :** మండలంలోని బెండలపాడు పంచాయతీ సమీపంలో వున్నా కనిగిరి గుట్ట అటవీ ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేద ఆదివాసీ కుటుంబాల స్థితి గతుల పై వారికీ విద్య-వైద్యం, మంచినీటి సమస్యలను టీపీసీసీ సభ్యురాలు వగ్గేల పూజ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే నియోజకవర్గంలోని అటవీ ప్రాంతాలలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల జీవనానికి కావలిసిన మంచినీరు, వైద్యం, రేషన్ షాపులో పేదలకు అందుబాటు ధరలలో 9 రకాల నిత్యావసర సరుకులు లాంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలోని 50 మందికి పైగా విద్యార్థులు బడికి వెళ్లాలంటే 3 నుంచి 4 కిలోమీటర్లు నడవవలిసి వస్తుందని, వర్షాకాలంలో ఈ విద్యార్థులు అటవీ ప్రాంతంలో నడవలేక బడికి దూరం అవుతున్నారని, వారికీ ఆ అటవీ ప్రాంతంలోనే స్కూల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొర్రా లలితా, ఐఎన్టి యుసి మండల అధ్యక్షులు షేక్ మదర్ సాబ్, మండల సీనియర్ నాయకులు మల్లం కృష్ణయ్య, వార్డ్ నెంబర్ ఓర్సు రామకృష్ణ, కణితి నాగులు, బాలు,బాబులల్,సీతరములు,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ అన్వార్ హుసేన్, కొండ్రు నాగరాజు, యువజన నాయకులు ఎం ప్రశాంత్, ఎండి పటేల్, మంద నాగరాజు,రత్నం, ఎన్ ఎస్ యు ఐ నాయకులు షేక్ వసీమ్,ఈడ అశోక్, కారం ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు ప్రారంభం

**ఆళ్లపల్లి ఆగస్టు 8 (మనం న్యూస్) :** మండల పరిధిలోని అర్హులైన పేద ప్రజలు గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎం రామారావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జీవో నెంబర్ 25 ప్రకారం గ్రామంలో దరఖాస్తు చేసుకునేవారు తీసుకురావాల్సినవి మహిళ పేరుతో సొంత ఇంటి స్థలం మహిళా పేరుతో ఉండాలని స్థల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, నివాస ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా బుక్ జిరాక్స్, వికలాంగులు అయితే సదరం సర్టిఫికెట్, జిరాక్స్లను దరఖాస్తుకు జత చేసి



ఎంపీడీవో కార్యాలయంలో ఆగస్టు 10వ తారీఖు సాయంత్రం లోపు అందజేయాలని అన్నారు. ఇంట్లో మహిళలు లేనియెడల పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు ఫారం స్థానిక మీ సేవ కేంద్రంలో లభిస్తుందని దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో లేదా గ్రామపంచాయతీ కార్యదర్శి గాని ఇవ్వగలరని తెలిపారు.

# గృహ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోండి



**పినపాక, ఆగష్టు 08(మనం న్యూస్) :** గృహలక్ష్మి పథకానికి మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసిందని పినపాక తహాశీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలిపారు. మంగళవారం పినపాక తహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకానికి ఈనెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మహిళల పేరు మీద ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ అయి ఉండాలని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు దారులైన నిరుపేదలందూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆదాయ,కుల ధృవీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు, ఓటర్ కార్డ్ బ్యాంక్ అకౌంట్ జత చేసి తహాశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ తాసిల్దార్ రాజారావు, ఆర్ ఐ వీరభద్రం, బాలకృష్ణ, యుడిసి రమేష్, తదితరులు పాల్గొన్నారు

# బానోత్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీ చేరికలు



**ఇల్లందు, ఆగస్టు 08 (మనం న్యూస్)ః** ఇల్లందు నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి కాంగ్రెస్ సత్తాను ప్రజల్లో చాటాలని బానోత్ విజయలక్ష్మి తనదైన ప్రత్యేక శైలిలో పర్యటిస్తున్నారు. మంగళవారం ఇల్లందు మండలం1. కొమ్ముగూడెం తండా 2. రాజ్య తండా, గ్రామాలలో కాంగ్రెస్ నాయకురాలు బానోతు విజయలక్ష్మి. విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో ప్రజల కష్టాలు తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏ విధంగా లబ్ధి చేకూరుస్తాను అని వారికి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తు పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఇల్లందు మండలం లచ్చగూడెం పంచాయతీ కొమ్ముగూడెం గ్రామ పొలిమేర నుండి గ్రామం లో వాడవాడలా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కోమ్మూ గూడెం గ్రామంలో 53 కుటుంబాలు ఎన్డి పార్టీ బిజెపిల నుండి బానోత్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ప్రముఖులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మాకు వరగబెట్టింది ఏమీ లేదని బానోత్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చి కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలను వివరించిన సందర్భంగా వారు చేసే అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీలో చేరామని వారు వివరించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎవరు అధైర్య పడద్దని అందరికీ కాంగ్రెస్ అండగా ఉంటుందని ధైర్యాన్ని చెప్పారు. విజయలక్ష్మి . ఆమెతో పాటు భర్త బానోత్ కిషన్ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ డిసిసి సెక్రెటరీ సిహెచ్ వీరబాబు శ్రీను బి రమేష్ ఎల్ నరేష్ భూక్య శోభన్ గుగ్లోత్ మంగీలాల్, ఎల్ బాలు, బి రాములు, రామ్ చందర్, భూక్య రమేష్, భూక్య వీరు, భూక్య బిచ్చా, జి హుస్సేన్, జి సరిత, జి రామ్ చందర్, ఎం రాందాస్, ఎం రాంసింగ్, భూక్య హుస్సేన్, రాములు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'డయల్ యువర్ ఎస్పీ' కార్యక్రమానికి విశేష స్పందన



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 8 (మనంప్రతినిధి) ః** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా జిల్లా ప్రజల సమస్యలు/ఫిర్యాదులను మంగళవారం స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 19 మంది భాదితులు తమ సమస్యలు/ఫిర్యాదులను తెలుపుకోవడానికి ఎస్పిని సంప్రదించారు. ఇందులో భూ తగాదాలకు సంభందించి 06, వ్యక్తిగత విషయాలకు సంభందించి 04, సాధారణ సమస్యలు 03, చీటింగ్ కేసులకు సంభందించి 05 మరియు లోన్ యాప్ కి సంభందించి 01 ఫిర్యాదు/సమస్యలను బాధితులు ఎస్పీకి తెలియచేసారు. సమస్యలను తెలుసుకున్న వెంటనే సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారం కోసం ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను తెలుపుకోలేని వారు నేరుగా ఎస్పీ కార్యాలయానికి వచ్చి తమ ఫిర్యాదు/సమస్యను తెలుపుకోవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఎంపీడీవోల కార్యవర్గం ఎన్నిక

## అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏం రామారావు వివేకరం





**ఆళ్లపల్లి , ఆగస్టు 8 (మనం న్యూస్)ః** జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంపీడీవోలు మంగళవారం జిల్లా కేంద్రంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యూనియన్ ఎన్నుకొని రెండు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా నూతనంగా ఎంపీడీవో జిల్లా సంఘ కార్యవర్గం ఏర్పాటు చేశారు. ఎంపీడీవో యూనియన్ అధ్యక్షులుగా ఎం. రామారావును రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వివేకరం (ఎంపీడీవో బూర్గంపాడు) ఉపాధ్యక్షులుగా అప్పారావు (పాల్వంచ ఎంపీడీవో) సహాయ కార్యదర్శిగా జి.రవీంద్ర ప్రసాద్ (చర్ల ఎంపీడీవో) కోశాధికారిగా ఎం .మంగమ్మ (ఎంపీడీవో చుంచుపల్లి) కార్యనిర్వాహన సభ్యులు జి.శ్రీనివాసరావు (ఎంపీడీవో అశ్వరావుపేట) చంద్రశేఖర్ (ఎంపీడీవో పినపాక) డి.బాలాజీ (ఎంపీడీవో ఇల్లెందు) డి.అన్నపూర్ణ (ఎంపీడీవో అన్నపురెడ్డిపల్లి). వీరిని నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి పి ఆర్ సి ఏర్పాటు చేసి ఐఆర్ ప్రకటించాలి అని పెండింగ్ లో ఉన్న 3 ృఅ ఖ్ఖా విడుదల చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.

# ఆదివాసీల మనగడకు ప్రమాదం తెస్తున్న మోడీ

## పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్



**ఇల్లందు ఆగస్టు 08 (మనం న్యూస్) ః** సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఆదివాసి పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని పి వై ఎల్ మహిళా సంఘ జిల్లా కార్యదర్శి మోకాళ్ళ సుగుణ అధ్యక్షతన ఇల్లందులో సదస్సు,ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మణిపూర్ ఆదివాసీలపై దాడులకు ప్రపంచ సిగ్గుపడుతుంది.ఆదివాసి రక్షణ అడవుల రక్షణలోనే.మోడీ బాటలో కేసీఆర్.మనుగడ కోసం ప్రతిఘటన పోరాటం చేయాలి.కొమరం భీమ్ అల్లూరి స్ఫూర్తితో పోరాడాలి.ఆదివాసి సదస్సులో సిఎల్సి ఉమ్మడిజిల్లా అధ్యక్షులు ఉపేందర్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులుమోకాళ్ళ. పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు సింగు ఉపేందర్ రావు, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్,ఐఎఫ్ టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య ప్రసంగిస్తూ మణిపూర్లోఆదివాసీలపై ఆర్ఎస్ఎస్ సాంగ్ పరివార శక్తులు రాష్ట్ర, కేంద్రప్రభుత్వాల అండదండలతో దాడులుకొనసాగిస్తున్నాయని దీని వెనక కార్పొరేట్ సంస్థలకు ఖనిజ సంపదలు కట్టబెట్టే లక్ష్యం ఉందని అన్నారు.ప్రపంచ దేశాల ముందు మోడీ చెప్పిన గొప్ప ప్రజాస్వామ్యం ఏదో మణిపూర్ఆదివాసీ మహిళలనునగ్నంగా ఊరేగించి అనాగరికంగా ప్రవర్తించిన హిందుత్వం మతోన్మాద శక్తులను చూసి ప్రపంచం సిగ్గుతో తలదించుకుంటుందని వారుఅన్నారు. ఆదివాసీల ఉద్యమాల ద్వారా సాధించబడిన అటవీహక్కులచట్టాలు,రాజ్యాంగ రక్షణలు బొంద పెట్టేందుకే మోడీ ప్రభుత్వం అటవీ హక్కుల సంరక్షణ నియమాలను తీసుకువచ్చిందని అన్నారు. తమ మనుగడకోసం సమ్మక్క, సారక్క, కొమరంభీమ్ ,అల్లూరి, గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమ అమరులు పుల్లారెడ్డి, రామనరసయ్య, లింగన్న, బొర్రా వీరస్వామి కాచినపల్లి అమరులు,ఎల్లన్న,ముస్మీ అమరవీరులు, ముఖ్తర్ పాషా స్ఫూర్తితో జల్ జంగిల్ జమీన్ హమారా అంటూ ప్రతిఘటించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సదస్సులో ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్ రేళ్ళ నాగలక్ష్మి,పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు చింత లాలమ్మ పివైఎల్ జిల్లా కార్యదర్శి నోముల భానుచందర్.జే.సీతారామయ్య, మోకాళ్ళ రమేష్,ఎండి రాసుద్దీన్, బి.రామ్ సింగ్,నర్సింగ్, ఏ.సాంబ, గణేష్,మోకాళ్ళ సుగుణ,నాగలక్ష్మి, లాలమ్మ, లింగన్న, వెంకటేష్, కిన్నెర రాజన్న, మోకాల ముత్తన్న తదితరులు పాల్గొన్నారు..

# గృహలక్ష్మి ఇండ్ల దరఖాస్తులు తేదీ పొడిగించాలి:సిపిఎం



**ఇల్లందు ఆగస్టు 08 (మనం న్యూస్)ః** ఇల్లందు మండలంలోనీ దేవులపల్లి యాకయ్య నగర్ లో మంగళవారం నిర్వహించిన సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ ఇల్లందు మండల కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ఇండ్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం ముఖ్యమంత్రి ని అభినందిస్తూనే జీవో 25 ద్వారా ఈనెల 10వ తారీకు వరకు ఆఫ్లైన్లో దరఖాస్తు తీసుకుంటాం అనేది సరికాదని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను గడువు తేదీ పొడిగించాలని డిమాండ్ చేశారు, ప్రభుత్వం ఇచ్చిన నామ్స్ ప్రకారం దరఖాస్తుదారులు దరఖాస్తు వెయ్యాలంటే ఆదాయం సర్టిఫికెట్ కులం సర్టిఫికెట్ ఎప్పటికీ తయారవుతాయి అన్ని వెంటనే గడువు తేదీ పొడిగించాలని లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటం చేపడుతాను ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మన్యం మోహన్ రావు, దరావత్ రాందాస్, విజయ, లక్ష్మి.సుజాత.కోటమ్మ,అమ్మి.హుస్సేన్,భీముడు,రజియా, మలేఖా, నీలరాణి, తదితరులు పాల్గొన్నారు..

# రెండో వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి

## శ్మశాన వాటిక కి వెళ్లే బ్రిడ్జిని పూర్తి చేయిస్తానని హామీ



**ఇల్లందు, ఆగస్టు 08 (మనం న్యూస్)ః** ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు మంగళవారం తన సిబ్బందితో ఇల్లందు పట్టణం పట్టణ ప్రజలకు మరింత దగ్గరైఎదుకు ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు ఇల్లందు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. అందులో భాగంగా నేడు 2 వార్డు గాంధీ బొమ్మ దగ్గర నుండి వార్డు అంతట పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు తెలుసుకున్నారు. వెంటనే పరిష్కారమయ్యే సమస్యలు అప్పటికప్పుడే దగ్గరుండి సమస్యను పరిష్కరించారు. దీర్ఘకాల సమస్యలు పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల రెండవ వార్డులో ప్రధానంగా స్మశాన వాటికకు వెళ్లే బ్రిడ్జి కూలడంతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని టెండర్ ప్రక్రియ పూర్తందని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సహకారంతో ఈ సంవత్సరంలో బ్రిడ్జిని పూర్తి చేసి తీరుతామని తెలిపారు. అక్కడక్కడ మిషన్ భగీరథ వారు తొవ్విన రోడ్లు కూడా త్వరలో వేపిస్తామని తెలియజేశారు. పక్కనే చెరువు ఉన్న తాగడానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న రెండో వార్డు ప్రజల నీటి కష్టాలు తీర్చామని తెలిపారు . డ్రైనేజీలు రోడ్లు ఇదివరకే వేసామని మిగిలిపోయినవి కూడా వేస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకు షావలి , మున్సిపల్ కౌన్సిలర్ కటకం పద్మావతి, మున్సిపల్ అధికారులు ఆర్ ఐ శ్రీనివాస్ , సానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, ఏఈ శంకర్. ఆయా సెక్షన్లకు సంబంధించిన అధికారులు సిబ్బంది వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన జడ్పీ చైర్మన్



**ఎర్రుపాలెం ,ఆగస్టు 8 ( మనం న్యూస్):** ఎర్రుపాలెం మండలం లో జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండల పరిధిలోని పెద్ద గోపారం, వెంకటాపురం, బుచ్చిరెడ్డిపాలెం గ్రామాలలో పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన మరియు పలు కుటుంబాలను జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు, పాల్గొన్నారు.

# జిరాక్స్ సెంటర్ల జోరు



**బూర్గంపహాడ్ ఆగస్టు 8 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని మీ సేవలో వద్ద జిరాక్స్ సెంటర్ల వద్ద జనంతో సందడి సందడిగా కనిపిస్తూ ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గృహలక్ష్మి పథకం కేవలం మూడు రోజులే గడువు ఉందని సోషల్ మీడియా వేదికగా వస్తున్న వార్తల నేపథ్యంలో లబ్ధిదారులు సతమతమవుతూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు గుంపులు గుంపులుగా తరలివస్తూ ఉన్నారు.అంతేకాకుండా గృహలక్ష్మి అప్లికేషన్ కేవలం రెండు రూపాయలు విలువ చేసే జిరాక్స్ కాపీని 30 నుండి 50 రూపాయలు చొప్పునఅమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు విచ్చలవిడిగా వినిపిస్తూ ఉన్నాయి...తెలంగాణ ప్రభుత్వం పేదవారికి గృహలక్ష్మి ద్వారా మూడు లక్ష రూపాయలు అందించేది మందికి వస్తుందో తెలియదు గాని వాటికి దరఖాస్తు చేసుకునేందుకు మాత్రం జనం ఎగబడుతున్నారు ఎక్కడ మీసేవ సెంటర్లు చూసిన ఎక్కడ జిరాక్స్ సెంటర్లు చూసిన జనంతో కిటకిటలాడుతూ ఉంది ఇదే అదునుగ జిరాక్స్ సెంటర్ వాళ్లు అధిక ధరలు వసూలు చేస్తూ ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారు అనే విమర్శలు గట్టిగా వినిపిస్తూ ఉన్నాయి.అంతేకాకుండా బూర్గంపహాడ్ తహసీల్దార్ బదిలీ పై వేరే మండలా వెళ్లారు. నూతన తహసీల్దార్ ఇంకా రావలసి ఉంది ఈ తరుణంలో కేవలం మూడు రోజుల్లో ఆదాయ కుల ధృవీకరణ పత్రాలు వస్తాయా రావా అనే అనుమానాలతో లబ్ధిదారులు సతమతమవుతున్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై రెవెన్యూ కార్యాలయంలో వినతి



**ఆళ్ళపల్లి, ఆగస్టు 8 (మనం న్యూస్) :** రాయపాడు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున రెండు టిప్పర్లు, ఒక జెసిబి సహాయంతో ఇసుక తరలించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రాయిపాడు గ్రామ పంచాయితీ సర్పంచ్ ఊకె ఈశ్వరితో సహా గ్రామస్తులు స్థానిక తాసిల్దార్ కార్యాలయం లో డిటి. అనుషకు మంగళవారం లిఖితపూర్వకంగా వినతి పత్రం అందజేశారు. సర్పంచ్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రాయిపాడు గ్రామ పంచాయితీ పరిధిలో గల కిన్నెరసాని బ్రిడ్జి వద్ద ఈనెల 6వ తేదీన ఆదివారం నాడు తెల్లవారుజామున మండల కేంద్రానికి చెందిన ఎక్స్ కవేటర్ సహాయంతో రెండు గుర్తు తెలియని టిప్పర్ లారీలలో ఇసుక తోడి నింపుతున్నారు. అది గమనించిన గ్రామస్తులమైన మేము ఇసుక తీసుకు వెళ్లడానికి అనుమతులు ఉన్నాయా అని అడిగేందుకు వెళ్లే సమయానికి ఇసుక నింపుకున్న రెండు టిప్పర్ లారీలు విషయం



తెలుసుకుని అక్కడినుండి వెళ్లిపోయారు. వెళ్లిపోతున్న సమయంలో టిప్పర్ల ఫోటోలు, ఇసుక తోడి పోస్తున్న ఎక్స్ కవేటర్ ఫోటోలు తీశామని, అనుమతులు ఉంటే మాకు చూపకుండా ఎందుకు వాహనాలతో వాహన చోదకులు పరారయ్యారని తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేసిన మూడు వాహనాలు, వ్యక్తులపై కేసు పెట్టి, తగిన చర్యలు తీసుకోవాలని సర్పంచ్, గ్రామస్తులు ఫిర్యాదు ద్వారా తెలియజేశారు . సాధ్యమైనంత త్వరగా దీనిపై పూర్తి సమాచారంతో వాహనాలపై, వ్యక్తులపై కేసు, చర్యలు చేపడతామని డీటీ అనుష రాయిపాడు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఊకే నాగేశ్వరరావు వి పుల్లయ్య వి చిన్న పాపయ్య వి బాబు మీ బాబురావు వి శ్రీనివాస్ వి సత్తయ్య పి రాజు పి రమేష్ పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి ఎమ్మెల్యే కందాళ : కందాళ దీప్తి రెడ్డి



**తిరుమలాయపాలెం, ఆగస్టు 8 (మనం న్యూస్) :** పేద ప్రజల అన్న పేద విద్యార్థులు అన్న ఆపదలో ఉన్న కుటుంబాలున్న కందాళ ఉపేందర్రెడ్డి ముందుగా చెల్లించి పోతాడని వారిపట్ల ఎంత దయా హృదయంతో సహాయం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తాడని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కూతురు దీప్తి రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాజారం పైనంపల్లి జూపెడ బచ్చోడు తండా గ్రామాల్లో ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ కందాళ ఫౌండేషన్ ద్వారా పాలేరు నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 28,000 మంది విద్యార్థులకు సుమారు 70 లక్షల వ్యయంతో ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేసినట్లు అంతేకాకుండా ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాల్లేకుండా ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు లక్షల రూపాయల ఖర్చు చేసి కోచింగ్ నిర్వహించి ఎంతమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని ఆమె అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ డిసిసిబి డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ కొప్పుల ఉపేందర్ రెడ్డి దొడ్డ స్టాలిన్ రెడ్డి ఎంపీటీసీ ధరావత్ శంకర్ నాయక్ సర్పంచ్ లు భాష బోయిన శైలజ బానోతు శ్రీను ఆర్మీ రవి ధరావత్ బిక్షం నాయక్ రామ సహాయం హరిత రెడ్డి



తదితరులు పాల్గొన్నారు.

**పలువురికి పరామర్శ**

పైనంపల్లి జంపాల సత్తేమ్మ,జిల్లపల్లి లింగయ్య,తాళ్ళపల్లి సత్తేమ్మ,మొరపాక మహేశ్వరి వాంకుడోత్ తండా₹ వాంకుడోత్ చాప్లీ ధరావత్ తండా ధరావత్ దస్రు జూపేడ బొల్లికొండ మల్సూర్,నూకల నర్సిరెడ్డి,బొల్లికొండ కోటమ్మ,పూజల రాములమ్మ బచ్చోడు తండా ధరావత్ పులమ్మ,దుబ్లో,గుగులోత్ వీరన్న,భూక్యా బాల్యా బచ్చోడు అడెపు లింగయ్య,బల్లెం రామస్వామి,గుండమల్ల వీరనాగమ్మ,తోట నర్సయ్య,నందిపాటి లింగమ్మ,విశాల్,వీరమ్మ,రామనబోయిన క్రిష్ణమ్మ గారి కుటుంబాలను పరామర్శించి,ఓదార్చి,మనో ధైర్యాన్ని కల్పించిన పాలేరు ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి గారి కుమార్తె దీప్తి గారు₹ ఈ 22 కుటుంబాల సభ్యులకు 10,000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు.

# మద్యం దరఖాస్తుల ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**భద్రాద్రి కొత్తగూడెం ఆగస్ట్ 8 (మనంప్రతినిధి) :** నూతన మద్యం పాలసీ దరఖాస్తుల ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆకస్మిక తనిఖీ చేశారు మంగళవారం చుంచుపల్లి మండలం బాబు క్యాంప్ లోని ఆబ్కారీ కార్యాలయంలో దరఖాస్తులు ప్రక్రియను తనిఖీ చేశారు. నూతన మద్యం దుకాణాలకు మంగళవారం 2 దరఖాస్తులు వచ్చినట్టు జిల్లా అబ్కారీ అధికారి జానయ్య తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లు పరిశీలించారు. కలెక్టర్ చేతుల మీదుగా దరఖాస్తుదారులకు ఎంట్రీ పాస్ అందచేశారు. ఈ నెల 4 వ తేదీ నుంచి 8వ తేది వరకు మొత్తం 25 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. శుక్రవారం నోటిఫికేషన్ విడుదల కాగా ఈ నెల 18 వ తేది సాయంత్రం 6 గంటల వరకు అన్ని పని దినాలలో దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా అబ్కారీ అధికారి జానయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ , కరంచంద్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు బాధ్యతలను మరింతగా పెంచుతాయి : ఎస్పి వినీత్ జీ



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 8 (మనంప్రతినిధి) :** ఇటీవల హెడ్ కానిస్టేబుళ్ళుగా పదోన్నతి పొందిన 09 మందిని కానిస్టేబుళ్లను మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ జి అభినందించారు. ఓఎస్డి కార్యాలయంలో పనిచేస్తున్న రవి, రామకోటేశ్వరరావు, రామనాథం, రాంబాబు, సురేష్, ఇంద్రలాల్, వాంకుడోతు రవి, యేసు, రాజేష్ ఖన్నాలకు పదోన్నతులు కల్పిస్తూ ఇటీవల ఐజీ/డిఐజి చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదోన్నతులు బాధ్యతలను మరింతగా పెంచుతాయని, పోలీస్ శాఖలో నిబద్ధతతో నిజాయితీతో పని చేసే వారికి ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ టి.సాయి మనోహర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ ను కలిసిన కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 8 (మనంప్రతినిధి):** కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలుసుకున్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని ప్రగతి భవన్ లో ఎంఎల్ఏ వనమా తన చిన్న కుమారుడు వనమా రామకృష్ణతో పాటు సీఎం కేసీఆర్ ను కలిసారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తనదేనని హామీనిచ్చినట్లు వనమా ఒక ప్రకటన విడుదల చేశారు.కొత్తగూడెం పట్టణంలోని మొర్రేడు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సిఎం నిధులు మంజూరు చేసినట్లు వనమా తెలిపారు.ఇటీవల తెలంగాణ హైకోర్టు ఎంఎల్ఏగా వనమా ఎన్నిక చెల్లదంటూ తీర్పునిచ్చిన నేపథ్యంలో, ఆ తీర్పును సుప్రీంకోర్టులో అప్పీల్ చేయగా, సుప్రీంకోర్టు తెలంగాణ హైకోర్టు తీర్పుపై నాలుగు వారాలపాటు స్టే విధించింది. దీంతో వనమాకు ఊరట లభించిన విషయం పాఠకులకు విదితమే. ఈ నేపథ్యంలో కొత్తగూడెం ఎంఎల్ఏ వనమా, సిఎం కెసిఆర్ ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# ర్యాలీలకు అనుమతి లేదు: ఎస్హెచ్ఓ కరుణాకర్



ఇల్లందు, ఆగస్టు 08 (మనం న్యూస్): ఇల్లందులో ఎటువంటి ర్యాలీలకు అనుమతి లేదని ఎస్ హెచ్ ఓ కరుణాకర్ తెలిపారు. ర్యాలీలు, సభలు నిర్వహించాలంటే ముందుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా అనుమతి పొందాలని విజ్ఞప్తి చేసారు. పోలీసుల అనుమతి లేకుండా ఎటువంటి ర్యాలీలు,సభలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు,నాయకులు,కార్యకర్తలు సహకరించాలని కోరారు.

# నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

## – కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్



**ఏన్కూరు, ఆగస్టు 8(మనం న్యూస్):** భారీ వర్షాల మూలంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వైరా నియోజకవర్గ నాయకులు బానోతు బాలాజీ నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏన్కూరు మండలంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా వరదలకు కొట్టుకుపోయిన పత్తి పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూ.. భారీ వర్షాలకు మండలంలో చాలాచోట్ల పత్తి పంటలు దెబ్బతిన్నాయని, పొలాల్లో ఇసుక మేటలు వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, ఎకరాకు రూ. 10 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పంట రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారాన్ని చేపట్టబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాలోతు నరసింహారావు, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, సురేష్, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకానికి తొలిరోజు భారీగా దరఖాస్తులు




**ఏన్కూరు, ఆగస్టు 8(మనం న్యూస్):** ఇళ్లులేని నిరుపేదల కోసం తెలంగాణ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. సొంత జాగా ఉండి ఇల్లు కట్టుకోవాలను కునేవారికి ప్రభుత్వం రూ.3 లక్షల ఆర్థిక సాయం చేయనుంది. ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తుల కోసం ప్రభుత్వం డెడ్ లైన్ విధించింది. అర్హులైన వారు ఈనెల 10వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. అయితే ఈ పథకంపై మండల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పథకం దరఖాస్తుకు మూడు రోజులే గడువు కావడం దీనికి కారణం. ఈ పథకానికి దరఖాస్తు చేయడానికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉండగా.. ఎక్కువ సంఖ్యలో మహిళలు మీసేవ కేంద్రాల వద్ద బారులు తీరి దరఖాస్తు చేస్తున్నారు. కొంతమంది మహిళలు మూడు రోజుల్లో కుల, ఆదాయ పత్రాలు ఎలా వస్తాయని ప్రశ్నిస్తున్నారు. దరఖాస్తు గడువును పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా మంగళవారం తొలిరోజు కావడంతో ఈ పథకం కింద సుమారు 520 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తుంది. నేడు, రేపు దరఖాస్తుల సంఖ్య రెట్టింపయ్యే అవకాశం ఉంది.

# నేటి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయండి



**ఏన్కూరు, ఆగస్టు 8(మనం న్యూస్):** నేటి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వైరా నియోజకవర్గ స్థాయి ఆదివాసీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. మంగళ వారం మండల కేంద్రంలోని కొమరం భీం విగ్రహం వద్ద ఆదివాసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏన్కూరు మండల కేంద్రంలో వైరా నియోజకవర్గస్థాయిలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి ఆదివాసి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, నాచారం సర్పంచ్ వర్స రాంబాబు, రాయమాదారం సర్పంచ్ ముక్తి లక్ష్మీనారాయణ, నాయకులు నాగరాజు, నాగేశ్వరరావు, గురవయ్య, వినోద్, రమేష్ పాల్గొన్నారు.

# గృహలక్ష్మి పథకంపై అయోమయం



**భద్రాచలం ఆగస్టు 8 (మనం న్యూస్):** భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ గృహలక్ష్మి పథక దరఖాస్తు కోసం ప్రజలు పడుతున్న అవస్థ పై స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.గృహలక్ష్మి పథకం దరఖాస్తు సమాచారం పూర్తిస్థాయిలో ప్రజలకు చేరలేదని,ఆ నోట ఈ నోట తెలుసుకుని ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నారని. అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు కావలసిన నియామక పత్రలలో (కులం,నివాస ధ్రువీకరణ పత్రాలు) తీసుకోవాలంటే 15 రోజుల వ్యవధి పడుతుందని. 10వ తేదీతో గడువు ముగుస్తుందని తెలియడంతో ప్రజలు ఆందోళనకు చెందుతున్నారు అని అన్నారు.

# వృత్తిదారులకు ఆర్థిక చేయూత

**(మొదటి పేజీ తరువాయి)**

రైతుభీమా అందిస్తున్నట్లు, గౌడలకు, నేతన్నలకు, కార్మికులకు భీమా, ఇంటింటికి నల్లా ద్వారా తాగునీరు, లకారం, మున్నేరు ఆర్సీసి వాల్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధిపథంలో పయనిస్తున్నట్లు మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, చేతి వృత్తుల మీద ఆధారపడే ప్రతి బిసి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి పర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం రూ. లక్ష సహాయాన్ని అందిస్తున్నదని తెలిపారు. జిల్లాలో 14808 మందిని అర్హులుగా గుర్తించినట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి దఫాలుగా పథక లబ్ది చేకూర్చుతామన్నారు. ఖమ్మం నియోజకవర్గ పరిధిలో కార్పొరేషన్ లో 1729 మంది, రఘునాథపాలెం మండలంలో 550 మందిని అర్హులుగా ఉన్నారన్నారు. మొదటి దఫాలో నియోజకవర్గానికి 300 మంది చొప్పున జిల్లాలో 1500 మందికి ఈ నెల చెక్కులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మొత్తాన్ని వృత్తిలో పెట్టుబడిగా పెట్టి, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొరేపల్లి శ్వేత, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, సిటీ లైబ్రరీ చైర్మన్ ఆశ్రీఫ్, కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గందరగోళంగా గృహలక్ష్మి..

**(మొదటి పేజీ తరువాయి)**

అంటున్నారని దరఖాస్తు దారులు చెపుతున్నారు. కొన్ని జిల్లాలలో గడువు తేదీని పొడిగించినట్లు వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో, జిల్లాకు సంబంధించి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. దీంతో దరఖాస్తుదారులు గందరగోళానికి గురవుతున్నారు. దీనికితోడు ఓ మండలంలో ముందు దరఖాస్తులు ఇచ్చేయండి దానికి జత చేయాల్సిన సర్టిఫికెట్ల విషయం తర్వాత చూద్దాం అని స్థానిక అధికారులు ప్రకటించినట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి.

**పక్షం రోజులు తేదీని పొడిగించాలి :**
**మున్సిపల్ పక్ష సిపిఐ నాయకులు వై.శ్రీనివాసరెడ్డి ...**

పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టి గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకునేందుకు కేవలం మూడు రోజుల వ్యవది విధించడం సరికాదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం మున్సిపల్ సిపిఐ పక్ష నాయకులు వై.శ్రీనివాసరెడ్డి అన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో మంగళవారం జరిగిన పట్టణ ముఖ్యనేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు హడావుడిగా ప్రకటించడం విస్మయానికి గురిచేస్తుందన్నారు. కేవలం మూడు రోజుల వ్యవధిలో పేదలు దృవీకరణ పత్రాలు ఎలా పొందుతారన్నారు. కులదృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము జారీకి రెవిన్యూ శాఖలో కనీసం పక్షం రోజులు వ్యవధి పడుతోందన్న విషయం అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. పూర్తి స్థాయిలో పేదలు దరఖాస్తులు చేసుకోవాలంటే కనీసం పక్షం రోజులు తేదీని పొడిగించాల్సిన అవసరం ఉందన్నారు. పథకం మంజూరులో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిష్పక్షపాతంగా అర్హులైన ప్రతీ పేదవాడికి మంజూరు చేయాలని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా పథకం మంజూరుని రూ.10లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, భూక్య దస్రు, జక్కుల రాములు, పల్నాటి ప్రశాంత్, కొచ్చెర్ల జోసఫ్, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# తహశీల్దార్‌ను సన్మానించిన మధిర మండల కాంగ్రెస్ నాయకులు

**మధిర,ఆగస్ట్8(మనం న్యూస్):**మధిర తాసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ స్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసి దుశాలువ తో సన్మానించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, బిసి సెల్ మండల అధ్యక్షులు చిలువెరు బుచ్చిరాం మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరి వంశీ,ఆదిములం శ్రీనివాస్, తదతరులు పాల్గొన్నారు.

# బిసి, ముస్లింబంధు దరఖాస్తుల

**(మొదటి పేజీ తరువాయి)**

పథకానికి దరఖాస్తులు తీసుకోవాలని యంపిడిఓలను , మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు . దళితబంధు పథకం గురించి ప్రస్తావిస్తూ రెండో దశ దళితబంధు పథకానికి దరఖాస్తులు స్వీకరించాలని , వచ్చిన దరఖాస్తులపై ప్రతి రోజు నివేదికలు అందచేయాలని అధికారులను ఆదేశించారు . ఈ సమావేశంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడి సంజీవరావు , బిసి సంక్షేమ అధికారి ఇందిర , మున్సిపల్ కమిషనర్లు , యంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు .

# రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విద్యార్థినికి భరతనాట్యంలో నర్తనబాల అవార్డు

**ఖమ్మం, ఆగష్టు 8(మనం న్యూస్) :** అభినయ నృత్యభారతి నాట్యమండలి వారు నిర్వహించిన అంతర్ రాష్ట్ర భరతనాట్యం పోటీలలో ఖమ్మం నగరంలోని విడివోస్ కాలనీలో ఉన్న రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న కె నయోనిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి నర్తన బాల 2023 అవార్డు పురస్కారాన్ని అందుకుందని రెజొనెన్స్ ఇన్ఫో పాఠశాల డైరెక్టర్ ఆర్.వి నాగేంద్రకుమార్ మెమోంటోను బహుకరిస్తూ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యాంశాల భోదనతో పాటు సాంస్కృతిక , కళారంగాలతో పాటు ఆట, పాటలలోను ప్రత్యేక శిక్షణ గురువులతో ఏర్పాటు చేస్తూ విద్యార్థుల సంపూర్ణ వికాస అభివృద్ధికి చక్కటి ప్రణాళికతో కృషి చేస్తూ వారిలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం అయినటువంటి కె.నీలిమ, కె.శ్రీధర్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్స్ మొగల్ అన్వర్‌బేగ్, టి. గోపాలకృష్ణ పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన

## జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

**మధిర,ఆగస్టు 8 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మధిర మున్సిపాలిటీ విడుదల చేసిన 30 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపాలిటీ చైర్ పర్సన్ లతా జయకర్ శ్రీకరం చెప్పారు. ఈ సందర్భంగా మధిర మున్సిపాలిటీలోని 8వ వార్డు మరియు 16 వ వార్డు లో గల పలు సిసి రోడ్లు మరియు సైడ్ సీసీ కాలువల సుమారు 30 లక్షలవిలువ చేసే నిర్మాణ పనులుకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ మధిర మున్సిపాలిటీ వివిధ హోదాలో ఉన్న నాయకులు కౌన్సిలర్లు, అధికారులు, వార్డు సభ్యులు, మొదలగువారు పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవాలలో పాల్గొన్న ఝాన్సీ రెడ్డి

### భారీగా స్వాగతం పలికిన గిరిజనులు



**పెద్దవంగర, ఆగస్టు 8, (మనం న్యూస్) :** గిరిజనుల సాంస్కృతిక పండుగ తీజ్ ఉత్సవాలు మండలంలోని రెడ్డికుంట తండాలో ఘనంగా జరిగాయి. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి తీజ్ ఉత్సవాల్లో పాల్గొని ఆడిపాడి అందరి దృష్టిని ఆకర్షించారు,రెడ్డికుంట తండాలో జరిగిన తీజ్ ఉత్సవాల్లో మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్ లతో కలిసి ..గోధుమ మొలకల బుట్టలను నెత్తిన పెట్టుకొని నృత్యం చేశారు. అంతకుముందు పెద్దవంగర ఎక్స్ రోడ్డు అంబేద్కర్ చౌరస్తాలో భారీ కాన్వాయ్ తో బయలుదేరారు. బాణా సంచలు కలుస్తూ ఘనం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ చేసుకునే గొప్ప పండుగ తీజ్ అన్నారు.వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వంమేనని, పాలకుర్తిలో గెలిచేది కాంగ్రెస్ నని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బాల్య వివాహాల రద్దు కోసం కృషి చేయాలి....



**బయ్యారం, ఆగష్టు 8(మనం న్యూస్) :** బాల్య వివాహాల రద్దు, బాలికల అక్రమ రవాణా నిర్మూలన కోసం అందరు సంబంధిత అధికారులకు సమాచారం అందించి కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు పూల్ చంద్, కైలాస సత్యార్థి సంస్థ సభ్యులు కోరారు. మంగళ వారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు, బాలికల అక్రమ రవాణా బాలకార్మిక వ్యవస్థల పై అవగాహన సదస్సు ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ కొందరు పిల్లల తల్లిదండ్రులకు వారి పిల్లలకు పని ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి వారిని వేరే ప్రాంతాలకు తరలిస్తారని వారిపట్ల జాగ్రతగా ఉండాలని సూచించారు. బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా పోక్సో చట్టం ప్రకారం శిక్షించ బడతారని చిన్న వయస్సు లో పిల్లలు మొబైల్ ప్రభావం తో అటువంటి ఘటనల కు పాల్పడిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు మొబైల్ కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రుల కంటే పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించే వారు ఎవరు ఉండరని, తల్లిదండ్రుల మాటలు ఉపాధ్యాయుల సూచనలు పాటించి ఉన్నత స్థాయికి చేరుకావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంకా స్వచ్ఛంద సభ్యులు, శ్రీలత, ఉమా మహేశ్వరి, ఉపాధ్యాయులు రాము నాయక్, దస్తగిరి, ధనంజయ, లక్ష్మీ నారాయుల తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలి

**గార్ల ఆగస్టు 8 (మనం న్యూస్):** రైతులు లాభసాటి పంటలపై దృ ష్టి చేపట్టాలని గార్ల మండల వ్యవసాయ శాఖ అధికారి కావటి రామారావు పేర్కొన్నారు మంగళవారం గార్ల మండల పరిధిలోని చిన్న కిష్టాపురం గ్రామంలో ఆయిల్ ఫామ్ పంట లో ఉద్యానవన అధికారి అరుణ్ తో కలసి క్షేత్ర సందర్శన చేపట్టి రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై తగిన రీతిలో సూచనలు సలహాలు చేశారు అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుకు అందిస్తున్న ప్రోత్సాహకాన్ని సద్వినియోగం చేసుకొని లాభసాటి పంటల సాగు వైపు దృష్టి పెట్టాలని ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులకు ఒక ఎకరానికి 60 మొక్కలకు ఒక్కొక్క మొక్క చొప్పున 194 రూపాయల వ్యయం కాగా మొక్క ఒక్కంటికి 20 రూపాయలు చెల్లించి మొక్కలను పొందవచ్చని మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వం సబ్సిడీ రూపంలో అందిస్తుందని మొక్కలు నాటిన మూడు సంవత్సరాల వరకు ప్రతి సంవత్సరానికి ఎకరానికి 4,200 రూపాయలు మెయింటెనెన్స్ చార్జీల కింద అందించడం జరుగుతుందన్నారు డ్రిప్ ఇరిగేషన్ కొరకు ఎస్సీ ఎస్టీ రైతులకు



100% సబ్సిడీ ఇతరులకు 90% సబ్సిడీ ప్రభుత్వం కల్పిస్తుందని రైతులు అంతర పంటలుగా మిరప పెసర మినుము వేరుశనగ వంటి పంటలను మూడు సంవత్సరాలు వేసుకోవచ్చని ఆయిల్ ఫామ్ దిగుబడి నాలుగు టన్నుల నుండి మొదలై గరిష్ఠంగా 12 14 టన్నుల వరకు వస్తుందని రైతులు ఆర్థికంగా లాభ పడటానికి ఈ పంట ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు అదేవిధంగా ఈ సౌకర్యం ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా ఉన్న ఫారెస్ట్ సాగు రైతులకు కూడా ప్రభుత్వం కల్పించిందని తెలిపారు ఈ క్షేత్ర సందర్శనలో ఏ ఈ ఓ రాజశేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు



## నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ

### జడ్పిటిసి అండ్ జడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్

**తొర్రూర్ ఆగస్టు 8 (మనం న్యూస్) :** మూడు పేద కుటుంబాలకుబియ్యం పంపిణీ చేసిన జడ్పిటిసి జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ఃవేరు వేరు కారణాలతో ఇటీవల చనిపోయిన మూడు నిరుపేద కుటుంబాలకు తన స్వంత ఖర్చులతో ఒక్కొక్కరికి 50 కేజీల బియ్యాన్ని జెడ్పీటీసీ మంగలపెల్లి శ్రీనివాస్ అంద చేశారు. వివరాలు 1.తొర్రూరు మున్సిపాలిటీకి చెందిన మంగలపెల్లి ఇరుగు రవి కుటుంబానికి 50 కేజీలు. 2. తొర్రూరు లో అటో డ్రైవర్ బానోత్ కిషన్ 50 కేజీలు.3.వెలికట్ట బందు సంధ్య కు 50 కేజీలు.ఈ కార్యక్రమంలో బందు రవి, బందు నారాయణ, బందు వెంకన్న, ఆటో మల్లేష్, మౌాగలపెల్లి పల్ల వెంకన్న, ఆఖిు రాయిశెట్టి వెంకన్న, κఅ భాస్కర్ , స్వామి, రాయి శెట్టి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా అంబరీష్

**మహబూబాబాద్, ఆగస్టు 08(మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాక అధికారిగా డాక్టర్ అంబరీష్ మంగళవారంనాడు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ జిల్లా కలెక్టర్ కె శశాంక ను తన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి బాధ్యతలు చేపట్టారు.అనంతరం కార్యాలయ అధికారులు సిబ్బంది శుభాకాంక్షలు తెలుపుతూ వైద్య ఆరోగ్యాధికారిని శాలువాతో సత్కరించారు.

# మాయల పకీరు మాటలు నమ్మొద్దు

- వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితం - పదికి పది సీట్లు గెలుపే లక్ష్యంగా పనిచేయాలి
- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం ఆగష్టు 8(మనం బ్యూరో) :** సీఎం కేసీఆర్ మాయల పకీరు అని ఆయన మాటలను రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మడం లేదని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ ను ఫాం హౌస్‌కే పరిమితం చేసేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని, ఎన్ని పథకాలు ఇచ్చిన ఓటమి తప్పదని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో కమిటీ చైర్మన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూరల్ మండలం సత్యానారయణపురంలోని టీ సీ వీ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం లోని బీ ఆర్ ఎస్ తో పాటు ఇతర పార్టీలకు చెందిన నాయకులు , కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొంగులేటి పార్టీ కుండువాలు కప్పి వారిని కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభ ను ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ... తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, దాని వలన లబ్ధిపొందింది కేసీఆర్ ఫ్యామీలి అన్నారు. ఇతర దేశాల్లో విపరీతంగా నల్లధనం దాచుకున్న చరిత్ర కేసీఆర్ ఫ్యామీలికి ఉందన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఖమ్మంలో జరిగిన రాహూల్‌గాంధీ సభకు అత్యధికంగా ప్రజలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు వచ్చి విజయవంతం చేశారన్నారు. పాలేరు కాంగ్రెస్ పార్టీ ఖిల్లా అన్నారు. జిల్లాలో గ్రూపలకతీతంగా ప్రతి కార్యకర్త పనిచేసి విజయం సాధించేందుకు కృషి చేయాలన్నారు. హస్తం గుర్తు పేదలకు సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలన్న, రాజన్న పాలన రావాలన్న కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సాధ్యమౌతుందన్నారు. పదికి పది సీట్లు సాధించి రాష్ట్ర పార్టీకి బహుమతిగా ఇవ్వాలన్నారు. రాబోవు రోజుల్లో తాను, భట్టివిక్రమార్క, రేణుకాచౌదరి, సంభాని , ఇతర సీనియర్ నేతలమంతా ఒకే వేదిక నుంచి కార్యకర్తలకు సలహాలు, సూచనలు చేస్తామని అన్నారు. తమ పార్టీ అభ్యర్థులెవరైన అంతీమంగా గెలుపుకోసమే పనిచేయాలన్నారు. కొత్త పాత అనే తేడా లేకుండా అందరూ కలుపుకుని పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి, రామ సహాయం నరేష్ రెడ్డి, బొర్రా రాజశేఖర్, మువ్వా విజయబాబు, తుళ్ళూరి బ్రహ్మయ్య, రామ సహాయం మాధవి రెడ్డి , పాలేరు నియోజక వర్గ నాయకులు చావా శివ



రామకృష్ణ , టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వర రావు, యూత్ కాంగ్రెస్ నాయకుడు రాంరెడ్డి చరణ్ రెడ్డి, మద్ది శ్రీనివాసరెడ్డి, బెల్లం శ్రీను, హరినాథ్‌బాబు, కొప్పుల అశోక్, కన్నేటి వెంకన్న, కళ్లెం వెంకట రెడ్డి, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్ , కొప్పుల చంద్రశేఖర్, మట్టే గురవయ్య తదితరులు ఉన్నారు.